నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 22 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 22, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES


## కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే

- సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ జనం
- ఆయన శ్రమతోనే మూడేండ్లలో కాళేశ్వరం
- ఓర్వలేకే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు
- కాంగ్రెస్, బీజేపీకి ఒక్కరే స్క్రిప్ట్ రైటర్
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ ఆఫీసు ప్రారంభం

..12లో



తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అధ్యక్షుడు రాజన్నను అభినందిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ప్రజాప్రతినిధులు, నేతలు



కరీంనగర్ మార్కెట్లో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

## 'సద్దుల'కు వేళాయె..



**నేడే పెద్ద బతుకమ్మ**

- ఊరూరా ఆడిపాడనున్న ఆడబిడ్డలు
- పూలవనం కానున్న పల్లెలు, పట్టణాలు
- వేడుకలకు పూర్తయిన ఏర్పాట్లు
- నిమజ్జన ప్రాంతాల్లో లైటింగ్, బారికేడ్లు
- వీధుల్లో విద్యుత్ వెలుగులు
- కళకళలాడుతున్న మార్కెట్లు

సద్దులకు వేళయింది.. నేటి పెద్ద బతుకమ్మ సంబురాలకు ఊరూవాడా ముస్తాబైంది.. ఎనిమిది రోజులపాటు ఆటపాటలతో హోరెత్తిన వేడుక, ఆదివారం అంబరాన్నంటనున్నది.. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆడిపాడేందుకు మహిళలు సిద్ధం కాగా, అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆయాచోట్ల వేదికలను సిద్ధం చేయడంతోపాటు చెరువులు, కుంటల వద్ద బారికేడ్లు, లైటింగ్ సౌకర్యం కల్పిస్తున్నది. కాగా, రెండు రోజుల నుంచే పూల విక్రయాలతో మార్కెట్లు సందడిగా మారాయి.

- కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 21

..మధ్యపేజీలో



**సమాజంలో గౌరవంగా బతుకుతున్న**

మాది నేత కుటుంబం. పోలియో వచ్చి కాళ్లు సచ్చుబడి పోయినయ్. మెల్ల మెల్లగా నడువ గలుగుతగని, ఎక్కువ దూరం వెళ్లలేను. వీపుల పెద్ద కంతి ఉంది. అసలే పేద కుటుంబంల పుట్టిన నాకు చదువుకుని ఉద్యోగం చేయాలని ఉంది. సర్కారు బడిలో పదో తరగతి చదువుకుని ఆర్థిక పరిస్థితి బాగోలేక మానేద్దామనుకున్న. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ రూ.3016లు చదువులకే ఖర్చు చేస్తున్న. పింఛన్ ఇస్తున్నప్పటి నుంచి ఇంటర్ పూర్తి చేసి, ఇప్పుడు అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుకుంటున్న. కేటీఆర్ సార్ పుట్టిన రోజున గిఫ్ట్ ఏ స్మయిల్ కింద నాకు త్రీ వీలర్ స్కూటీ ఇచ్చిన్రు. రోజూ స్కూటర్‌పైనే కాలేజ్‌కి పోతున్న. సైకిల్ కొనే స్థోమతే లేని నాకు కేటీఆర్ సారు స్కూటర్ ఇచ్చిన్రు. ముందుకు పోవాలన్న ధైర్యం వచ్చింది. సమాజంలో గౌరవంగా బతుకుతున్న. బాగా చదువుకుని కేటీఆర్ సార్ పేరు నిలబెడుత. ఆసార్‌తో సిరిసిల్ల బాగా డెవలప్ అయ్యింది.

-వెల్లి గణేశ్, దివ్యాంగుడు, సిరిసిల్ల



# ఆసరా పింఛన్ ₹5016



కేసీఆర్ అంటే ఆసరా పెన్షన్‌దారులకు ఒక నమ్మకం.. విశ్వాసం. తెలంగాణ సాధించి, ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు పెంచి అమలు చేయడంతో ఆ నమ్మకం మరింత బలపడింది. 2014కు ముందు కేవలం రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్లను మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.వెయ్యికి పెంచగా, రెండోసారి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.3,016, మిగతా వాళ్లకి రూ.2,016 చొప్పున ఇస్తూ ఆదుకోవడంతో వృద్ధులు కేసీఆర్‌ను తమ పెద్ద కొడుకులా భావించారు. దివ్యాంగులకు ఇటీవలే రూ.4,016కు పెంచారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.6016, మిగతా వర్గాలకు రూ.5016 ఇస్తానని మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వడంతో ఎక్కడ చూసినా దీనిపైనే చర్చ జరుగుతోంది. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు ఇలా ప్రతి ఒక్కరూ కేసీఆర్ ఇచ్చిన హామీపై పూర్తి స్థాయిలో విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

-కరీంనగర్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ)

- వచ్చే ఏడాది నుంచి రూ.3016 పంపిణీ
- ఏటా రూ.500 చొప్పున నాలుగేళ్లలో రూ.5016కు పెంపు
- దివ్యాంగులకు వచ్చే ఏడాది రూ.5016
- ఏటా రూ.300 చొప్పున నాలుగేళ్లలో రూ.6016కు పెంపు
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెన్షన్ల పెంపుపై హర్షం
- సీఎం కేసీఆర్ హామీపై రెట్టింపు విశ్వాసం
- సర్వత్రా జరుగుతున్న చర్చ
- తప్పక అమలవుతుందని ధీమా
- మళ్లీ గెలిపించుకుంటామంటున్న లబ్ధిదారులు

..మధ్యపేజీలో

.. వివరాలు 5లో

## బీఆర్ఎస్‌తోనే ముస్లింల సంక్షేమం




కలెక్టరేట్: మంత్రి గంగుల కమలాకర్‌ను గజమాలతో సత్కరిస్తున్న ఎంఐఎం నాయకులు

- వందలాది ఎకరాలు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- పేదల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేశాం
- మంత్రి గంగుల కమలాకర్
- పదెకరాల స్థలం కేటాయించినందుకు ముస్లిం స్వచ్ఛంద సంస్థల జేఏసీ సన్మానం

..2లో

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు

..12లో

## అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

- బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- జమ్మికుంట, హుజూరాబాద్ మండలాల్లో పర్యటన

..12లో

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- రేపాకలో ఆశీర్వాద సభ విజయవంతం



ఇల్లంతకుంట : రేపాకలో ఎమ్మెల్యే రసమయికి తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళ